13వ పాఠం సెప్టెంబరు 19-25

# విశ్వాసముతో ఒక అడుగు ముందుకు

సబ్బాతు మధ్యాహ్నము సెప్టెంబరు 19

ఈ వారమునకు చదువ వలసిన వాక్యములు : ఫిలిప్పీ 2:5-11, మత్తయి 4:18-20; అపొ॥కార్య 9:3-6, 10-20; యోహాను 21:15-19; 1యోహాను 3:16-18.

**కంఠతవచనము:** **"క్రీస్తు యేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగి యుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగిన వాడై యుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచి పెట్టకూడని భాగ్యమని ఎంచుకొనలేదు గాని, మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను" (ఫిలిప్పీ 2:5-7)**

పరలోకములోని మహిమను దేవదూతల ఆరాధనను మరియు తండ్రి యొక్క సహవాసమును విడిచి పెట్టడమనునది ఊహించజాలని త్యాగమే. అయినప్పటికి తండ్రి ప్రేమను తిరిగి సంపాదించుకొనుటకు మానవజాతి యావత్తును విమోచించుటకు మరణము మరియు వేదన కలిగియున్న ఈ లోకములోనికి యేసు వచ్చెను. "విమోచకుడు తాను విమోచించిన వారితో కలిసి దేవుని సింహాసనము యెదుట నిలువబడితే తప్ప మన విమోచనము కొరకు ఆయన చెల్లించిన మూల్యము యొక్క విలువ ఎన్నటికి తెలుసుకొనలేము. శాశ్వతమైన ఆ పరలోకపు గృహము యొక్క మహిమను ఒక్కసారి మన ఇంద్రియములు ఆనందపు అంచులను తాకినప్పుడు యేసు ఇంతటి వైభమును విడిచి పెట్టి వచ్చాడా అని మనము గుర్తిస్తాము. ఆ విధముగా యేసు పరలోకపు ఆవరణములనుండి బహిష్కృతుడుగా చేయబడుయే గాక మన కొరకు అపజయమును మరియు తప్పిపోయే ప్రమాదమును కూడా ఆయన ఎదుర్కొన్నాడని గ్రహిస్తాము. అప్పుడు మన కిరీటములను ఆయన పాదముల చెంత పెట్టి "వధింపబడిన గొఱ్ఱెపిల్ల శక్తియు, ఐశ్వర్యమును, జ్ఞానమును, బలమును, ఘనతయు, మహిమయు స్తోత్రమును పొందనర్హుడని గొప్ప స్వరముతో పాడెదము" (ప్రకటన 5:12) ఎలెన్ జివైట్ యుగయుగాల ఆకాంక్ష పుట 131.

మన రక్షణ నిమిత్తము యేసు చేసిన బలియాగము యొక్క విలువ లెక్కించజాలనిది. ఆయన మనలను నడిపించుటకు ఆహ్వానించినపుడు మనము ప్రత్యుత్తరమిచ్చి ఆయన ఆజ్ఞను గైకొని, ఆయన రాజ్యము కొరకు తప్పిపోయిన జనుల యొద్దకు వెళ్ళుటకు ఆయనతో మనము కలిసినపుడు కొన్ని త్యాగములు చేయవలసి వస్తుంది. యేసు చేసిన త్యాగముతో మన త్యాగాన్ని పోల్చి చూస్తే అది ఎన్నటికి సమానమవ్వదు. కాని ఆత్మలను సంపాదించే పరిచర్యలో పాల్గొన్నపుడు అది మన

విశ్వాసముతో ముందుకు దూసుకొని వెళ్ళినట్లవుతుంది. అది మనలను సౌకర్యవంతమైన ప్రదేశము నుండి చిక్కులతో కూడిన స్థితిలోనికి నడిపిస్తుంది. కొన్ని సమయాలలో మనలను త్యాగములు చేయమని మన ప్రభువు ఆహ్వానిస్తాడు. అయితే మనము చేసే త్యాగాల వలన ఆయన మనకనుగ్రహించే ఆనందము ఎన్నో రెట్లు ఘనమైనదిగా ఉంటుంది.

–సెప్టెంబరు 26, సబ్బాతుదినమున ఈ పాఠమును అధ్యయనము చేయుటకు ఈ వారమంతయు చదువవలెను.

**ఆదివారం** **సెప్టెంబరు 20**

## ఆత్మ త్యాగము ద్వారా యేసు చూపించిన ప్రేమ

క్రీస్తు యొక్క మనస్సు మనలో నివసించునట్లు మనము అనుమతించాలని అపొస్తలుడైన పౌలు మనలను ప్రోత్సహించుచున్నాడు. ఇది కొన్ని ఆసక్తికరమైన ప్రశ్నలకు మనలను నడిపిస్తుంది. క్రీస్తు యొక్క మనస్సు ఎటువంటిదైయున్నది? ఆయన యొక్క ఆలోచన సరళిని ఏది అదుపు చేస్తుంది? ఆయన ఆలోచనల యొక్క సారాంశము ఏమిటి?

**ఫిలిప్పీ 2:5-11 చదువుడి. క్రీస్తు యొక్క ఆలోచనలలో ఉన్న అభిరుచిని గూర్చి ఈ వాక్యాలు ఏమి బయలుపర్చుచున్నవి? మరియు ఆయన జీవితమొత్తము యొక్క నమూనాను ఏది నడిపించినది?**

-------------------------------------------

-------------------------------------------

శాశ్వత కాలము నుండి యేసు దేవునితో సమానమైనవాడుగా ఉన్నాడు. పౌలు ఈ వాక్యాల ద్వారా ఆ శాశ్వత సత్యమును వివరిస్తున్నాడు. "ఆయన దేవుని స్వరూపము కలిగినవాడై యుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకొనలేదు" (ఫిలిప్పి 2:6) స్వరూపము అని తర్జుమా చేయబడిన మాట గ్రీకు పదమైన "మెర్ఫె" నుండి వచ్చినది. అనగా దాని యొక్క పూర్తి "సారాంశము" అని అర్థమునిస్తుంది. విలువలో సమానముగా ఉన్న రెండు విషయాలను అది "జత" చేస్తుంది. ఎస్‌డిఎ బైబిలు వ్యాఖ్యానము దానిని ఈ విధముగా వివరిస్తుంది. ఇది క్రీస్తును తండ్రితో సమానునిగా నిలువబెడుతుంది. ఏ ఇతర విధమైన శక్తికి మించి ఉన్నతమైన వానిగా ఆయనను చూపిస్తుంది. క్రీస్తు స్వచ్ఛందముగా పొందిన అవమానము యొక్క లోతులను స్పష్టముగా చూపించుట కొరకు పౌలు ఈ మాటలను నొక్కి చెప్పవలసి వచ్చెను. సంపుటి 7, పుట 154. ఆయన కలిగియున్న శాశ్వత స్వభావమును గూర్చి మాట్లాడుతూ ఎలెన్ జి వైట్ ఈ విధముగా చెప్పియున్నారు. క్రీస్తునందు జీవమున్నది. ఆ జీవము ఆయనకు మౌలికమైయున్నది. దానిని ఆయన ఎవరి యొద్ద నుండి అప్పుగా తెచ్చుకొనలేదు. మరియు ఎవరి యొద్ద నుండి పొందలేదు" యుగయుగాల ఆకాంక్ష పుట 530.

శాశ్వత కాలము నుండి దేవునితో సమానుడైన యేసు “తనలో తాను కీర్తించుకొనలేదు” ఫిలిప్పి 2:7. ఇది కూడా గ్రీకులో ఆశ్చర్యమును కలిగించే రీతిలో చెప్పబడినది. దానిని ‘రిక్తునిగా’ చేసుకొనెను అని తర్జుమా చేయబడినది. యేసు స్వచ్ఛందముగా తనకున్న అధికారమునుండి, హక్కు నుండి ఏమియు కోరకుండా తనను తాను ‘ఖాళీ చేసుకున్నాడు’ దేవునితో సమానమని భావించకుండా ఒక సామాన్యమైన వినయము కలిగిన సేవకునిగా మానవ జాతికి చెందేవానిగా అప్పగించుకున్నాడు. ఒక సేవకుడే పరలోకము యొక్క ప్రేమ చట్టమును విశ్వమంతటికి బయలుపర్చి యున్నాడు. చివరికి ప్రేమ నిర్వహించగలిగిన కార్యమును సిలువ మీద చేసి చూపించెను. శాశ్వతముగా మనలను రక్షించు నిమిత్తము ఆయనే తన ప్రాణమును సమర్పించుకొనెను.

“యేసు ఆలోచనల యొక్క సారాంశమును తనను తాను అర్పించుకొనుట ద్వారా చూపించాడు. యేసును అనుసరించడమంటే మనము ఆయన ప్రేమించినట్లు ప్రేమించాలి. ఆయన సేవ చేసినట్లు మనము సేవ చేయాలి. ఆయన సువార్త పరిచర్య చేసినట్లు మనము సువార్త పరిచర్య చేయాలి. మన స్వార్థపరమైన కోరికలను విడనాడి నిస్వార్థముగా పని చేయాలి. ఆవిధముగా చేయుట వలన మనకు కొంత ఖర్చవుతుంది. అయితే క్రీస్తుకు సమస్తము ఖర్చయిపోయినది. అందుచేత దేవుడు ఆయనను అధికముగా హెచ్చించెను. ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను” (ఫిలిప్పి 2:9)

భూమి మీద మనము చేసే ఎటువంటి త్యాగమైనను అది పరలోకము యొక్క విలువతో సమానము. మన ఈ యాత్రలో త్యాగములు చేయవలసియుంటుంది. అయితే సేవ చేయుట ద్వారా లభించే ఆనందము అన్నింటికి మించినదై యుంటుంది మరియు అది మనలను క్రీస్తుతో శాశ్వత కాలము జీవించే ఆనందములో మనలను చేర్చుతుంది. పరలోకపు విలువతో మనము పోల్చి చూచినప్పుడు ఇక్కడ మనము చేసే త్యాగములు బహు నిరర్థకమైనవిగా ఎంచబడతాయి.

**క్రీస్తు నామము కొరకు నీవు ఎప్పుడు నీ స్వార్థమును విడిచి ఆత్మ త్యాగమును చేస్తున్నావు? నీ క్రైస్తవ నడవడిని గూర్చి నీ జవాబు నీకేమి చెప్పుచున్నది?**

**సోమవారం** **సెప్టెంబరు 21**

## తీర్మానించుకొనుటకు పిలుపు

మీరు పేతురు మరియు యోహాను అనుకోండి, సుందరమైన గలిలయ ప్రాంతములో సూర్యుడు అప్పుడే ఉదయిస్తూ రాత్రియందు ఏర్పడిన చల్లని గాలిని తరిమివేస్తున్నాడు. మీ తలంపులన్ని ఒక విషయము మీదే కేంద్రీకరించబడి యున్నవి. చేపలను పట్టుట, ఎక్కువ చేపలను పట్టుట గురియైయున్నది. ఈ మధ్య కాలములో చేపలను వేటాడుట వలన మంచి ఫలితాలు వస్తున్నాయి. అందుచేత ఆ దినమున చేపలను విస్తారముగా పట్టాలనే దిశగా ఆలోచనలు సాగిపోతున్నాయి. అప్పుడు ఉదయ కాలము యొక్క వెలుతురులో నజరేయుడైన

యేసు వారి యొద్దకు నడుచుకుంటూ వస్తున్నాడు. అంతట బహు కొన్ని నిమిషాలలో మీ జీవితము యావత్తూ మారిపోతుందని ఊహించుకొని యుండకపోవచ్చును. నీవు ఇక ఎన్నడు పూర్వము వలె ఉండలేవు.

**మత్తయి 4:18 చదువుడి. క్రీస్తును అనుసరించాలనే ఒక తీవ్రమైన తీర్మానమును పేతురు మరియు యోహానులు తీసుకొనుటకు ఎందుచేత సిద్ధముగా ఉన్నారు? వారు చేపలను పట్టి జాలరులుగా కొనసాగుటకంటే దానికన్నా ఒక ఉన్నతమైన ఉద్దేశముతో యేసు వారిని పిలుచుచున్నాడని ఈ వాక్యములోని ఏ భాగము సూచిస్తుంది.**

---------------------------------------------

---------------------------------------------

యోహాను సువార్త ప్రకారము ఈ మనుష్యులకు యేసును గూర్చి సుమారు ఒక సంవత్సరమునుండి తెలుసుకొని ఆయనకు వారు పూర్తిగా సమర్పించుకోలేదు. క్రీస్తును వారు చూచినపుడు ఆయనలో దైవికమైన వాడని కనుగొనుటయే గాక, ఆయన ఆకారము, మాటలు, క్రియలు ఇవన్నియు కూడా దైవ సంబంధమైన కార్యము నిమిత్తమై వారిని పిలుచుచున్నట్లు ఆ గలిలయ ప్రాంతపు జాలరులు గ్రహించియున్నారు. వారు వారి పడవలను, వృత్తిని మరియు పరిచయమైన ప్రాంతాలను విడిచి వెళ్ళుట అదొక సామాన్యమైన ఆహ్వానము కాదు గాని అది ఒక దైవ సంబంధమైనదై యున్నదని వారు గ్రహించారు. మరియు ఆయనను వెంబడించుటకు నిశ్చయించుకున్నారు. నేడు నీవు చేయుచున్న వృత్తిని విడిచి రమ్మని నిన్ను పిలువకపోవచ్చు గాని ఒక సాధారణమైన ఉద్దేశముతో అనగా ఆయన ప్రేమను పంచుతూ మరియు ఆయన నామ మహిమార్థమై ఆయన సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చుటకు మిమ్మును పిలుచుచున్నాడు.

**మత్తయి 9:9 సుంకమును వసూలు చేయుచున్న మత్తయిని యేసు పిలిచి యున్నాడు. గమనించండి. ఈ వాక్యములో మీరు చూచిన అసాధారణ విషయమేమిటి?**

---------------------------------------------

---------------------------------------------

రోమా ప్రపంచములో పన్నులను వసూలు చేయువారు, వారికున్న అధికార బలమును ఉపయోగించి తరచుగా సామాన్య ప్రజలను బాధించుచు పన్నులను బలవంతముగా తీసుకునేవారు. ఇశ్రాయేలు దేశమంతటిలో వారు ఎక్కువ ద్వేషమునకు మరియు తృణీకరణకు గురయ్యేవారు. “నన్ను వెంబడించు” అని మత్తయికి క్రీస్తు యిచ్చిన ఆహ్వానమును బట్టి అంతకుముందే యేసుని గూర్చి అతనికి తెలిసియుండవచ్చుననియు మరియు ఆయనను వెంబడించాలనే ఆశ అతనిలో ఉండవచ్చునని ఊహించుటకు అవకాశము ఉన్నది. అతనికి ఆహ్వానము రాగానే అతడు సిద్ధముగా ఉన్నాడు. క్రీస్తు అతనిని అంగీకరించి తనను శిష్యులలో ఒకనిగా పిలుచుచున్నాడని తెలిసి ఆశ్చర్యపోయాడు.

మన హృదయముల యొక్క అంతరంగములలో జీవితమందు ఇంకా ఏదో ఎక్కువ

కావాలనే కోరిక ఉంటుంది. మనము కూడా ఏదో విలువైన వైభవము కలిగిన మరియు ఘనమైన లక్ష్యము కొరకు జీవించాలని కోరుకుంటాము. అందుచేత "నన్ను వెంబడించుము" అని మత్తయిని పిలిచినట్లుగా క్రీస్తు మనలను పిలుచుచున్నాడు.

**యేసును వెంబడించుటకు మనుష్యులు ఏమి విడిచి పెట్టవలసి వచ్చిందో ఆలోచించుడి. అయితే ఆవిధముగా చేయుట వలన అంతిమముగా ఎల్లప్పుడు ఎందువలన దాని విలువను పొందగలుగుదుము?**

మంగళవారం సెప్టెంబరు 22

## పౌలు : దేవుని చేత ఎన్నుకొనబడిన పాత్ర

పౌలు క్రీస్తును అంగీకరించిన తరువాత ఆయన జీవితమంతయు సమూలముగా మార్పు చెందినది. క్రీస్తు ఆయనకు మొత్తముగా ఒక నూతన భవిష్యత్తును అనుగ్రహించెను. అతనికి చాలా సౌకర్యవంతముగా ఉన్న దశ నుండి అతడు ఎన్నడు ఊహించనట్టి అనుభవములోనికి నడిపింపబడ్డాడు. పరిశుద్ధాత్మ యొక్క నడుపుదల ద్వారా అపొస్తలుడైన పౌలు మధ్యధరా సముద్ర తీర ప్రాంతములో ఉన్న ప్రపంచమునకు దేవుని వాక్యమును ప్రకటించెను. అతని యొక్క సాక్ష్యము క్రైస్తవ మత చరిత్రను మరియు లోకమును మార్చివేసినది.

**అపొ॥కా 9:3-6; 10-20 చదువుడి. పౌలు యొక్క జీవితమునకు ఒక దైవ సంబంధమైన లక్ష్యము యేసుకు ఉన్నట్లు ఈ వాక్యాలు ఏవిధముగా బయలుపర్చుచున్నవి?**

-----------------------------------------------

-----------------------------------------------

యేసు తన నామము పేరిట సాక్ష్యమిచ్చుట కొరకు సర్వ సాధారణముగా వారి వలన అసంభవము అనుకునే వారిని పిలిచేవాడు. దయ్యముల చేత పీడింపబడిన వారిని గూర్చి వ్యభిచారియైన ఒక సమరయ స్త్రీ, ఒక సుంకరిని, గలిలయ జాలరులను మరియు ఇపుడు క్రైస్తవ్యమును దారుణముగా హింసించి నటువంటి వారిని గూర్చి ఆలోచించుడి. వీరందరు కృప చేత మార్పు చెందినవారై వారి హృదయములు ఆనందముతో నింపబడిన వారై వారి జీవితములలో క్రీస్తు చేసిన ఆశ్చర్యకరమైన కార్యములను గూర్చి ప్రకటించమని వారిని పంపించెను. వారి అనుభవములను ఇతరులతో పంచుకొనుటకు ఏ ఒక్కరూ ఎన్నడు అలసిపోలేదు. క్రీస్తు వారి యెడల ఏమి చేసాడో అది చాలా అద్భుతమైనది కాబట్టి వాటిని వారు ఇతరులతో పంచుకొనవలసియున్నారు. వారు నెమ్మదిగా ఉండలేకపోయారు.

**అపొ॥కార్య 28:28-31 మరియు 2తిమోతి 4:5-8ని పోల్చి చూడుడి. క్రీస్తు కొరకు ఆత్మలను సంపాదించే పరిచర్యలో తన సమర్పణా జీవితమంతటిలో పౌలు ఎన్నడూ సంకోచించలేదని చెప్పే సూచనలేమున్నవి?**

-----------------------------------------------

-----------------------------------------------

పౌలు రోములో గృహ నిర్భంధములో ఉండగా తన జీవితమందు చివరి భాగములో ఈ విధముగా ధృవీకరించాడు “కాబట్టి దేవుని వలనైన ఈ రక్షణ అన్యజనుల యొద్దకు పంపబడియున్నదని మీరు తెలుసుకొందురుగాక వారు దాని విందురు” (అపొ॥కార్య 28:28). బైబిలు ఏమి చెప్పుచున్నదంటే “తన యొద్దకు వచ్చు వారందరిని సన్మానించి, ఏ ఆటంకములేక పూర్ణ ధైర్యముతో దేవుని రాజ్యమును గూర్చి ప్రకటించుచు ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన సంగతులు బోధించుచు ఉండెను” (అపొ॥కార్య 28:30,31). పౌలు తన జీవితము యొక్క చివరి సమయములో “ఒక సువార్త సేవకుని పని చేయమని ఆయన తిమోతిని ప్రేరేపించెను. పౌలు తనను గూర్చి ఈ విధముగా చెప్పుకొనగలిగాడు. “మంచిపోరాటము పోరాడితిని నా పరుగు కడ ముట్టించితిని. విశ్వాసము కాపాడుకొంటిని” (2తిమోతి 4:7).

దేవుడు పౌలును పిలిచినంత ఆకస్మిక పరిస్థితులలో మనలను పిలువకపోయినప్పటికి, లోకమును మార్చి వేయగల ఆయన క్రియలను చేయుటకు ఆయనతో కలిసి ఆ పరిచర్యలో పాల్గొనుటకు ప్రతి ఒక్కరూ దేవుని చేత పిలువబడియున్నాము. పౌలు అనేక సంవత్సరాలు ఎన్నో శ్రమలను, కష్టములను ఎదుర్కొనినను (2కొరింథి 11:25-30). తనకు ప్రభువు ఇచ్చిన పిలుపును బట్టి విశ్వాసములో నిలిచియుండి హింసించిన ఇతడు క్రైస్తవ విశ్వాసమును గూర్చి ప్రకటించు విషయములో గొప్ప ప్రఖ్యాతిగాంచి యున్నాడు. యేసు తరువాత మరియు ప్రభువు సేవ కొరకు ఎవరు అతని లేక ఆమె జీవితాన్ని సమర్పించుకుంటారో అట్టి వారి ద్వారా ప్రభువు ఏమి చేయగలడో వివరించుటకు పౌలు శక్తివంతమైన సాక్షిగా నిలిచియున్నాడు.

**నీవు ఏమి చేయాలని దేవుడు నిన్ను పిలిచియున్నాడు? దానిని నీవు చేయుచున్నావా?**

**బుధవారం** **సెప్టెంబరు 23**

## ప్రేమ యొక్క అవసరములు

ప్రేమ ఎల్లప్పుడు క్రియల రూపములో తనను తాను స్పష్టపరచుకుంటుంది. నశించిపోవుచున్న మానవుల కొరకు మనము ఏదో ఒకటి చేయవలసియున్నామనే విషయాన్ని క్రీస్తు కొరకు ఉన్న మన ప్రేమ మనలను బలవంతము చేస్తుంది. పౌలు కొరింథులో సేవ చేయుచున్నప్పుడు కొరింథీ సంఘానికి ఈ విధముగా చెప్పాడు “క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది” (2కొరింథి 5:14). మనము రక్షింపబడుటకు కొన్ని చెడ్డ విషయాలను విడిచి వేయుట అనునది క్రైస్తత్వము కాదు. యేసు ఆయన రక్షింపబడి ఉంచుటకు పరలోకములో కొన్ని చెడ్డ విషయాలను విడిచి పెట్టలేదు. ఇతరులు రక్షింపబడులాగున ఆయన సమయమును మన తలాంతులను మన ధనమును ఇవ్వాలని యేసు మనలను ఆహ్వానించుట లేదు గాని మన జీవితములను ఆయనకు సమర్పించుకొనుటకు ఆయన మనలను ఆహ్వానించుచున్నాడు.

గలిలయ సముద్ర తీర ప్రాంతములో ఒక ఉదయకాలమున యేసు తన శిష్యులతో మాట్లాడుతూ దైవ సంబంధమైన ప్రేమకున్న అవసరములను గూర్చి వివరించియున్నాడు.

**యోహాను 21:15-19 చదువుడి. ఏ ప్రశ్నను యేసు మూడుసార్లు పేతురును అడిగెను? పేతురు యొక్క సమాధానము ఏమిటి? ఈ ప్రత్యేకమైన ప్రశ్నను యేసు మూడుసార్లు ఎందుకు అడిగెను?**

--------------------------------------------

--------------------------------------------

ప్రభువును ఎరుగనని పేతురు మూడుసార్లు చెప్పెను. పేతురు యొక్క పెదవుల నుండి ప్రేమతో కూడిన జవాబును యేసు రాబట్టెను. పేతురు దేవుని ప్రేమతో క్షమింపబడెననియు, యేసు యొక్క సేవలో అతడు చేయవలసిన పని ఇంకా ఉన్నదనియు అతడు నమ్మేవిధముగా అతని నమ్మకమును శిష్యుల యొక్క సమక్షములో యేసు తిరిగి నిర్మించుకున్నాడు.

**యోహాను 21:15-19 మరొకసారి చదవండి. క్రీస్తు యెడల పేతురుకున్న ప్రేమను ధృవీకరించుకొనిన తరువాత ప్రత్యేకముగా యేసు స్పందించిన తీరును ఈసారి గమనించుడి. పేతురిచ్చిన జవాబునకు యేసు ప్రతిస్పందిస్తూ అతనిని ఏమి చేయమని కోరెను?**

--------------------------------------------

--------------------------------------------

దేవుని సంబంధమైన ప్రేమ ఊరకనే యుండక, చురుకైన రీతిలో పని చేస్తూ ఉంటుంది. యధార్ధమైన ప్రేమ, ఉత్తేజపరిచే ఒక అనుభూతి మాత్రమే కాదు. కోమలమైన భావము మాత్రమే కాదు. దానిలో వాగ్దానమును కలుపుకుంటుంది. ప్రేమ పని చేయమని మనలను బలవంత పెట్టును. ఈ పాపలోకములో తప్పిపోయి నిరాశలో కూరుకుపోయిన దేవుని యొక్క బిడ్డల యొద్దకు అది మనలను చేర్చుతుంది. పేతురుతో యేసు "నా గొఱ్ఱెలను మేపుము" అని చెప్పినపుడు అది ఒక ఆజ్ఞ మరియు ఓదార్పును కలుగచేయుటకు మళ్ళీ హామీ ఇవ్వడం అందులో కనిపిస్తుంది. ప్రేమకు స్పందించవలసిందని ప్రభువు పిలుచుచున్నాడు. ప్రభువు బంధింపబడినపుడు పేతురు ముమ్మారు బొంకినను, అటువంటి సిగ్గుమాలిన పని చేసినను అతడిని క్షమించి అతడు చేయవలసిన పని చాలా ఉన్నదని యేసు ప్రోత్సహించాడు. యేసు ఎవరో తెలియదని పేతురు చెప్పడమే కాకుండా తన మీద శాపములతో అనగా ప్రభువు ముందుగానే చెప్పినట్లుగా, పేతురు తన స్పందనను చూపెట్టాడు.

ఇక్కడ గ్రహించవలసిన విషయము ఏమిటి? మన ప్రభువును ఘోరముగానే ఆయన ఎవరో తెలియదన్నట్లుగానే మన క్రియల ద్వారా నిరూపించి యుండవచ్చును. అయితే శుభవార్త ఏమిటంటే మనకు కృప ఇప్పటికి అందుబాటులో ఉన్నది లేక లభ్యమవుతున్నది. మరియు దేవుడు అంతటితో ఆగిపోలేదు లేని యెడల. మీకు ఇష్టమైతే ఆయన సేవలో మీరు చేయవలసిన పని ఇంకనూ ఉన్నది.

**పేతురువలె నీవెపుడైనా "ప్రభువు ఎవరో తెలియదని బొంకియున్నావా?" అది నిజమైతే ఈ వృత్తాంతము ద్వారా నీకు ప్రభువు చెప్పే మాటలు ఏమిటి?**

గురువారం సెప్టెంబరు 24

## ప్రేమ యొక్క ఆధీనములో

యేసు మరియు పేతురు మధ్య జరిగిన సంభాషణ యొక్క ముగింపులో ఇద్దరు మనుష్యులు సముద్రపు ఒడ్డున కలిసి నడవడము చూస్తున్నాము. సముద్రపు ఒడ్డున కెరటములు వేగముగా వచ్చి తాకుచుండగా వారు ఆయనకు శిష్యులుగా ఉండకోరిన యెడల వారు కొంత మూల్యము చెల్లించాల్సి వస్తుందని పేతురుతో యేసు చెప్పుచున్నాడు. “అందుకు యేసు, నా గొఱ్ఱెపిల్లలను మేపు” అని పేతురుకిచ్చిన ఆహ్వానమును గనుక అతడు అంగీకరించినట్లయితే అతడు ఎదుర్కొనవలసిన విషయాలను స్పష్టముగా తెలుసుకోవాలని యేసు యొక్క ఉద్దేశమైయున్నది.

**యోహాను 21:18,19 చదువుడి. శిష్యులుగా ఉండుట అనగా దానిలో వారు చెల్లించాల్సిన మూల్యమునుగూర్చి యేసు పేతురునకు ఏమి చెప్పియున్నాడు? అప్పటి అతని జీవితములో పేతురు ఉలిక్కి పడు ఒక విషయాన్ని యేసు ఎందుకు అతనికి బయలుపర్చాడనుకొనుచున్నావు?**

------------------------------------------------

------------------------------------------------

ఒక దినమున పేతురు హతసాక్షి అనుభవమును పొందబోవుచున్నాడనే విషయాన్ని ఈ మాటలలో క్రీస్తు ముందుగానే తెలియపర్చియున్నాడు. సిలువ మీద అతని చేతులు చాచుకొని ఉంటాయని చెప్పెను. క్రీస్తు చెప్పిన గూఢమైన విషయములో పేతురుకు ఆయన ఒక అవకాశమును ఇచ్చాడు. అతనికి జీవితము అనుగ్రహించు గొప్ప ఆనందమును దేవుని రాజ్యము కొరకు ఆత్మలను సంపాదించుట ద్వారా పొందుదువని ఆయన చెప్పెను. పెంతుకోస్తు దినమున వేలాదిమంది క్రీస్తు యొద్దకు రావడము అతను చూడబోవుచున్నాడు. అతడు యేసు యొక్క నామములో అద్భుత కార్యములను చేయబోవుచున్నాడు. మరియు అనేక వేల మంది యెదుట యేసు మహిమపర్చబడబోవుచున్నాడు. క్రీస్తు యొక్క సువార్త పరిచర్యలో సహదాసునిగా నిత్య సంతోష సహవాసములో అతడు పాలు పంచుకొనబోవుచున్నాడు.

అయితే అటువంటి యోగ్యత అతనికి ఊరకనేరాదు. దానికి అతడు కొంత మూల్యమును చెల్లించవలసియున్నాడు. అతడు సంపూర్ణముగా తన జీవితమును సమర్పించుకొనవలసియున్నాడు. పేతురు తన కళ్ళను బాగుగా తెరచియుంచి వాగ్దానము చేయవలసియున్నాడు. యేసును వెంబడించుటకు లేక ఆయనతో జతగా కూర్చుండుటకు ఆయన చేసిన బలియాగమునకు సమానమైనది మరొకటి ఉండదని పేతురు తెలుసుకున్నాడు.

**1యోహాను 3:16-18 చదువుడి. యోహానుకు ప్రేమ అంటే అదేదో స్పష్టత లేని ఊహ కన్నా ఎక్కువైనదే అని గ్రహించాడు. ప్రేమ యొక్క అంతిమ త్యాగమును గూర్చి యోహాను ఏవిధంగా వివరించాడు?**

---------------------------------------------

---------------------------------------------

అనంతకాలములో మనము ఏమి ఎన్నడు చేయని విషయాలు త్యాగములుగా కనిపిస్తాయి. మన సమయమును, జీవితాలను, మన ప్రయాసను పెట్టబడిగా పెట్టినప్పుడు దాని యొక్క ఫలితమును అమితముగా ఉంటాయి. ప్రేమను క్రియా రూపముగా మార్చడము అభిప్రాయములను వాగ్దానములుగా మార్చడము ఎంత సంతోషకరమైన విషయము. మనకున్న దానిలో ఏమియు మిగుల్చుకొనక దేవుని ప్రేమకు స్పందించినపుడు క్రీస్తును రాయబారులముగా మన సేవ ద్వారా ఇతరుల యొద్దకు సాక్షులముగా వెళ్ళినపుడు, మన జీవితముల యొక్క లక్ష్యమును నెరవేర్చుకున్న వారమవుతాము. మరియు ఇటువంటి విషయాలను గూర్చి యేసు సరైన రీతిలో చెప్పియున్నాడు. "ఈ సంగతులు మీరు ఎరుగుదురు గనుక వీటిని చేసిన యెడల మీరు ధన్యులగుదురు" (యోహాను 13:17). మన జీవిత విధానము ద్వారా లోకమునకు ఆయన ప్రేమను మరియు సత్యమును పంచుకొనుట ద్వారా దేవుని మహిమపర్చి మన ఉనికి యొక్క అర్ధమును నెరవేర్చినపుడు జీవితమునకు గొప్ప ఆనందమును మరియు ఎల్లకాలము నిలిచియుండి సంతోషము కలుగుతుంది.

**శాశ్వతత్వము యొక్క భావమును గ్రహించుట కొంచెము కష్టమైన విషయమే. దాని విషయమై మనకందరికి తెలిసినది కేవలము కొంత సమయమునకు వర్తించే పదము అని అనుకుంటాము. ఇప్పుడు ఇక్కడ లేనటువంటి మనము అనుభవించనటువంటి మంచి జీవితము శాశ్వత జీవితమును గూర్చి ఊహించుకోండి. ఇక్కలేనటువంటిది మంచిదనుకునే వేరొక నిత్య జీవము యేసునందు ఉందనే వాగ్దానము ఉన్నపుడు దానిని మనము ఎందుకు పోగొట్టుకోవాలి?**

**శుక్రవారం** **సెప్టెంబరు 25**

## అదనపు అధ్యయనము

"సంఘము మీద ఆధ్యాత్మిక పర్యవేక్షణ ఉన్న నాయకులు, దేవుని సేవలో ప్రతి సంఘ సభ్యుడు ఏదో ఒక విధముగా పాల్గొనే రీతిలో అవకాశములను సృష్టించుటకు వివిధ మార్గములను ఎంచుకోవాలి. మరియు ప్రణాళికలను సిద్దము చేసుకోవాలి. గతించిన కాలములో ఈ విధమైన రీతులలో ప్రణాళికలను వేయలేదు. ఒకవేళ ప్రణాళికలను సిద్దము చేసిన వాటిని సంపూర్ణముగా అమలు పర్చకపోవడం, సభ్యుల తలాంతులను సక్రమముగా వినియోగించుకొనకపోవడము వలన జరిగిన నష్టమును కూడా అంచనా వేయుట అప్పటిలోనే

జరిగియున్నది. దేవుని పనిలో నాయకులు, సైనికాధికారులవలె ప్రత్యేకముగా అధ్యయనములు నిర్వహించి సరియైన ప్రణాళికలను సిద్ధము చేసుకొని అనభిషిక్తులనబడే సంఘ సభ్యులు వారి స్నేహితులకు మరియు వారి పొరుగు వారికి సేవ చేసే విధముగా స్త్రీ పురుషులను సిద్ధము చేసి వారందరిని సంఘ అధికారులకు, పనివారు మరియు సువార్త బోధకులతో జత కలిపి సువార్త ప్రచారములో పాల్గొనాలి.

"పాపులు రక్షింపబడుటకు యదార్థమైన వ్యక్తిగత సేవ చేసే మనుష్యులు ఉండాలి. ప్రజల యొద్దకు జీవ వాక్యమును తీసుకొని వెళ్ళాలి గాని వారంతట వారు వెదకుచూ జీవ వాక్యామును వినుటకు వచ్చే వరకు వేచి యుండకూడదు. శ్రద్ధగా పనిచేయుటకు కావలసిన ఉత్సాహమును కలిగించే మాటలు మాట్లాడుట ఎంత ప్రయోజనకరము. మనము ఇప్పుడు శాశ్వత లోకము యొక్క అంచుల యొద్ద ఉన్నాడు. సమయమును వృధాపర్చలేము. ప్రతి క్షణము ఒక బంగారు అవకాశముగా పరిగణించాలి. యదార్థముగా దేవునిని అనుసరించి ఆయన యొద్ద నుండి కృపను బలమును పొంది దేశాంతర సువార్త సేవ క్షేత్రములో పనిచేయు పనివారు ఎవరున్నారు?

ప్రతి సంఘములోను తలాంతులున్నవి. సరియైన సేవా విధానమును అమలు పర్చినట్లయితే అవి అభివృద్ధి చెంది దేవుని సేవలో పనిచేయుటకు అవి సహాయపడతాయి. మన సంఘములు బలపర్చబడుటకు అటువంటి విధానము అవసరమైయున్నది. ఎలెన్ జి వైట్, సంఘమునకు సాక్ష్యములు, సంపుటి 9, పుటలు 116,117.

## చర్చనీయాంశములు

1. ఎలెన్ జి వైట్ ఇచ్చి ఆ సలహా యొక్క ప్రధాన భావమేమిటి? ఆ సలహాలు నీ వ్యక్తిగతముగా సాక్ష్యమిచ్చే పరిచర్యకు ఏవిధముగా ప్రభావితము చేస్తుంది?

2. యదార్థమైన ప్రేమ ఏవిధముగా బయలుపర్చబడుతుంది? యదార్థమైన ప్రేమకు సంబంధములేని విధముగా నకిలీ ప్రేమ ఏవిధముగా పనిచేస్తుంది?

3. ప్రాణమును పోగొట్టుకొను పర్యంతము ప్రభువు కొరకు త్యాగము చేసిన మనుష్యులను గూర్చి మీ తరగతిలో చర్చించండి. ఆ వృత్తాంతాల నుండి మీరేమి నేర్చుకొనగలరు?

4. ఆదివారము నాడు చేసిన అధ్యయనము యొక్క చివరి భాగములోని ప్రశ్నకు మీ జవాబేమిటో ఆలోచించండి. క్రీస్తు కొరకు మీరేమి త్యాగము చేసారు? అసలు ఏమైనా త్యాగము చేసారా? ఎందుకు త్యాగము చేసారు? అలా చేసిన వానికి ఏమైనా విలువ ఉన్నదా? నీవు ఆ విధంగా ఎందుకు చేసావో క్రైస్తవుడు కాని వానికి ఎట్లు వివరిస్తావు?

❖❖❖

SEVENTH - DAY
ADVENTIST
CHURCH



SUBHAVAARTHA
TELEVISION

**బైబిల్ అంటే... కేవలం ఒక మతానికి లేదా ఒక విశ్వాసానికి పరిమితమైన గ్రంథం కాదు.**

# ఎడ్వెంటిస్టుల ప్రార్థనా పిలుపు

# ADVENTISTS PRAYER CALL MINISTRY

వాలంటీర్స్ / పాస్టర్లు సభ్యులను దర్శించు సమయమందు, వారి ప్రార్థనా విన్నపములను ఈ నంబర్ **7382921657** కి ఫోన్ చేసినచో వెంటనే వారి కొరకు ప్రార్థన చేయబడును

**ప్రార్థన సమయం :** ఉదయం 10 గంటల నుండి
సాయంత్రం 5 గంటల వరకు



పాస్టర్ షడ్రక్ సామ్యేల్ గారిచే "లేఖనాలు పరిశోధించుడి" కార్యక్రమము ప్రతి సోమవారం సా॥ గం॥ 7.30 ని॥ల నుండి గం॥ 8.30 ని॥ల వరకు. సెల్ : 09444448864



పాస్టర్ జి.ఎలిషారావు గారు
సెల్ : 9491708701

## "దేవుని నిజమైన వెలుగు"

కార్యక్రమము ప్రతి బుధవారము
ఉ॥ 6.00 గ॥ల నుండి
6.30 ని॥ల వరకు



పాస్టర్ విజయ్ చెరుకూరి గారు
సెల్ : 7093131171



**డా॥ శరత్ బాబు గారిచే "కడవరి కాలం" కార్యక్రమము**

ప్రతి సోమవారం సా॥ 5 గం॥ల నుండి 5.30 ని॥ల వరకు
ప్రతి శుక్రవారం(తెల్లవారుజామున) ఉ॥ 2.30 ని॥ల నుండి 3 గం॥ల వరకు
సెల్ : 080 - 55259395

పై వర్తమానములు శుభవార్త టెలివిజన్ ఛానల్‌లో వీక్షించండి! ఆశీర్వాదాలు పొందండి!!



**Pr. G. Elisha Rao**
**Cell :9491708701**

## GOD'S TRUE LIGHT

*(English With Hindi Translation)*

**SUBHSANDESH TELIVISION**

*Every Thursday Morning 6:30 - 7 : 00*



**Pr. Vijay Cherukuri**
**Cell :7093131171**